## కాంగ్రెస్ అధిక మెజారిటీతో విజయం

### సిపిఐ జిల్లా కార్యదర్శి తోట మల్లికార్జున్‌రావు



**ప్రజాపక్షం/వాజేడు:** సిపిఐ, కాంగ్రెస్ పొత్తులో భాగంగా మహబూబాద్ పార్లమెంట్ అభ్యర్థి బలరాంనాయక్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వాజేడు మండలం ధర్మారం గ్రామంలో ముఖ్య కార్యకర్తల సమావేశంలో కార్యకర్తలకు కాంగ్రెస్ అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. తోట మల్లికార్జునరావు మాట్లాడుతూ బిజెపి చేస్తున్న మతోన్మాద ప్రచారాలను తిప్పి కొట్టాలని, చేసిన హామీలను అమలు పరచకుండా మభ్య పెడుతుందని అన్నారు. బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇస్తానని మభ్య పెట్టింది. మూడు నల్ల చట్టాలను అమలు పరిచి వాటివల్ల అనేక రైతులను ఇబ్బంది పెట్టి ఇబ్బందులకు గురి చేస్తుందన్నారు. సిపిఐ నాయకులు ఆచంటి ప్రసాద్, బట్టి సంతోష్,శ్రీను,రాంబాబు,రమేష్,తదితరులు ఉన్నారు.

## చామల విజయానికి సిపిఐ బైక్ ర్యాలీ



**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి:** కాంగ్రెస్ భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి చామల కిరన్‌కుమార్‌రెడ్డి గెలుపు కాంక్షిస్తూ శుక్రవారం సిపిఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జనగామ పట్టణంలో ద్విచక్ర వాహన ర్యాలీ నిర్వయించారు. సిపిఐ కార్యాలయం నుంచి రైల్వే స్టేషన్, బస్టాండ్, అంబేద్కర్ చౌరస్తా మీదుగా ర్యాలీ జరిగింది. ర్యాలీని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఆది సాయన్న ప్రారంభించారు. ర్యాలీలో టిపిసిసి సభ్యులు చెంచారపు శ్రీనివాస్‌రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ వేమళ్ల సత్యానారాయణరెడ్డి, వైస్ చైర్మన్ కంచె రాములు, జాయ మల్లేశం పాల్గొని సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆది సాయన్న మాట్లాడుతూ దేశంలో మోదీ పీడ విరగడవ్వాలంటే భువనగిరిలో చామల కిరన్‌కుమార్‌రెడ్డి గెలుపొందాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యురాలు పాతూరి సుగుణమ్మ, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మంగళంపల్లి జనార్ధన్, పట్టణ కార్యదర్శి చొప్పరి సోమయ్య, కేమిడి మలయల్య, మేటె శ్రీశైలం, నగేష్, మల్లేశం, గుర్రం మదు, బూమండ్ల ఐలయ్య, బూడిగ వీరస్వామి, యాకయ్య, పుప్పాల ఐలయ్య, ఎం సుదర్శన్, సిహెచ్ శంకర్, వెంకటయ్య, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## మతతత్వ రాజకీయాలకు బుద్ధి చెప్పాలి



**ప్రజాపక్షం/కేసముద్రం:** బిజెపి మతతత్వ రాజకీయాలకు బుద్ధి చెప్పాలని సిపిఐ మండల కార్యదర్శి చొప్పరి శేఖర్, మండల సహాయ కార్యదర్శి మంద భాస్కర్ అన్నారు. శుక్రవారం మండలంలోని మహమూద్ పట్నం మూల స్తంభం, తౌర్య తండాలలో సిపిఐ బలపరిచిన మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ గెలుపునకు విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా చొప్పరి శేఖర్, మంద భాస్కర్ మాట్లాడుతూ దేశంలో నరేంద్ర మోడీ నేతృత్వంలోని బిజెపి సర్కార్ 10సంవత్సరాల పాలనలో మతాల పేరుతో, కులాల పేరుతో ఘర్షణలు సృష్టించి దాడుల కు పాల్పడింది తప్పా ప్రజలకు చేసింది ఏమీ లేదన్నారు. ప్రజాసంపద, జాతీయ సంపదను కార్పొరేట్ సంస్థలకు అప్పనంగా అప్పగించింది. దేశ రక్షణ కోసం, ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగ పరిరక్షణ కోసం, కార్మిక చట్టాల అమలు కోసం సిపిఐ బలపరిచిన కాంగ్రెస్ అభ్యర్థి పోరిక బలరాం నాయక్‌ని గెలిపించాలని పిలుపునిచ్చారు. సిపిఐ నాయకులు కాసు సాయి చరణ్, ఎస్కె ఇమామ్, చక్రు, సోమల తదితరులు పాల్గొన్నారు.

## మోదీని చిత్తుగా ఓడించాలి

### కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి దొడ్డికిష్టయ్య



**ప్రజాపక్షం/చిట్యాల:** బిజెపి దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీని పార్లమెంట్ ఎన్నికల్లో ఓడించాలని బడుగు బలహీన వర్గాల ప్రజల ఇంటి దీపమైన కాంగ్రెస్ పార్టీని ప్రజలందరూ కలిసి చేతి గుర్తుపై ఓటు వేసి గెలిపించుకోవాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి దొడ్డికిష్టయ్య అన్నారు. శుక్రవారం దళిత కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బొట్ల రవి ఆధ్వర్యంలో స్థానిక ప్రెస్క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ముఖ్యఅతులుగా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి దొడ్డి కృష్ణయ్య కాంగ్రెస్ జిల్లా పార్టీ ఉపాధ్యక్షుడు ఓరం సమ్మయ్యలు మాట్లాడుతూ దేశంలో నరేంద్ర మోడీ నిరంకుశ పాలనను పాతరేయ్యాలని రాజ్యాంగ రిజర్వేషన్లను కాపాడుకోవాలని ఎ స్సీ బీసీ మైనార్టీలపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్న బిజెపి పార్టీని దేశము నుండి తరిమి కొట్టాలని వారు మండిపడ్డారు అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని రక్షించుకోవాలని మోడీని సిత్తుగా ఓడించి మనువాదాన్ని తరిమికొట్టాలని కోరారు భారత దేశంలో బిజెపి పార్టీ ఆర్ఎస్ఎస్ బజరంగ్దళ్ సిద్ధాంతాలను అవలంబిస్తూ రిజర్వేషన్లలో దేశాన్ని నిలువునా నాశనం చేసే అవకాశం ఉందని రోజురోజుకు బిజెపి ఆగడాలకు హద్దు లేకుండా పోయిందని మణిపూర్ దారుణం దళిత యువతులపై దుర్మార్గపు చర్యలకు పాల్పడుతూ ఎన్నో అరాచకాలు చేసిన రాబందు ఒకే గాలివానకు కూలిపోయిన సందంగా ఈ పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి అంతం తప్పదని వారు హెచ్చరించారు. మందకృష్ణ మాదిగ సామాజిక ఉద్యమ నేత నుండి రాజకీయ నేతగా రూపం తరం చెందాడు మాదిగలను మోసం చేసి బిజెపిలో చేరి మాదిగలకు మనగడ లేకుండా చేస్తున్నాడని మాదిగలు గమనించి బిజెపిని ఓడించాలని కాంగ్రెస్ పార్టీని గెలిపించుకోవలసిన బాధ్యత అందరిపై ఉందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ జిల్లా ఇన్చార్జ్ ఏకు రవీందర్,కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి గడ్డం కొమురయ్య, చిట్యాల ఎంపిటిసి దబ్బెట అనిల్, కాంగ్రెస్ పార్టీ మండల యూత్ అధ్యక్షుడు అల్లకొండ కుమార్, కాంగ్రెస్ పార్టీ దళిత నాయకులు పాల్గొన్నారు.

## హామీలు మరిచిన పాలకవర్గాలు

### ఎంసిపిఐ(యూ) రాష్ట్ర కార్యదర్శి గాదెగోని రవి



**ప్రజాపక్షం/ నర్సంపేట :** బిజెపి అధికారంలోకి వచ్చాక విభజన హామీలను ఏఒక్కటి అమలు చేయకపోగా, గిరిజన యూనివర్సిటి ని పేరు ప్రకటించిన ఎలాంటి అభివృద్ధి నిధులు వెచ్చించకుండా సవతిప్రేమ ఆదివాసి గిరిజన గూడాలపై చూపిస్తుందని ఎంసిపిఐ(యూ) రాష్ట్ర కార్యదర్శి గాదెగోని రవి అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో మహబూబాబాద్ పార్లమెంట్ స్థానంలో పోటి చేస్తున్న ఆదివాసీ గిరిజన సంఘాల ఉమ్మడి అభ్యర్థి చందా లింగయ్యకు ఎంసిపిఐ(యూ), బహుజన లెఫ్ట్ ఫ్రంట్ సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్లు ఆయన తెలిపారు. నర్సంపేట పట్టణంలోని ఓంకార్ భవన్‌లో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆదివాసీలకు కవచం 1/70 చట్టమని, ఆచట్టాన్ని పూర్తిగా రద్దు చేసే కుట్ర చేస్తుందన్నారు. అడవి సంపదను కార్పొరేట్ సంపన్న వర్గాలకు దారదత్తం చేస్తుందని విమర్శించారు. గిరిజన ప్రజలపై తప్పుడు కేసులు పెట్టిందని విమర్శించారు. నాయకులు గోనె కుమారస్వామి, నాగెల్లి కొమురయ్య, కుసుంబ బాబురావు, కన్నం వెంకన్న, మహ్మద్ రాజా సాహెబ్, రాజమౌళి, కేశెట్టి సదానందం, జన్ను రమేష్, మార్త నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# కవిత విడుదల కోసమే.. బిఆర్ఎస్, బిజెపి కుమ్మక్కు

### రాష్ట్ర ఆటవి, దేవదాయశాఖ మంత్రి కొండ సురేఖ



**ప్రజాపక్షం/ సిద్దిపేట ప్రతినిధి :** పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్‌కు ఓటేస్తే.. కెసిఆర్ ఎంపిలను అమ్ముకుంటాడని.. ఎంఎల్‌సి కవిత విడుదల కోసమే బిఆర్ఎస్, బిజెపిలు కుమ్మక్కైనారని రాష్ట్ర ఆటవి, దేవదాయశాఖ మంత్రి కొండ సురేఖ ఆరోపించారు. బిఆర్ఎస్‌ను ప్రజలు గద్దె దింపిన కూడా మాజీ సిఎం కెసిఆర్ కెసిఆర్ కాంగ్రెస్ పార్టీ నేతలను బూతులను తిడుతూ రెచ్చగొడుతున్నారన్నారు. కేంద్రంలో ఇండియా కూటమి అధికారంలోకి వస్తే అందరి బతుకులు బాగుపడుతాయన్నారు. సిద్దిపేట నియోజక వర్గం పరిధిలోని ఎన్సాన్‌పల్లి, పుల్లూరు, నారాయణరావుపేట, చిన్నకోడురు, నంగునూరు మండల కేంద్రాల్లో జరిగిన ఎన్నికల ప్రచార సభలో ఆమె ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. బిఆర్ఎస్, బిజెపి నాయకుల మాయమాటలు ఎటిట పరిస్థితుల్లో నమ్మవద్దని సూచించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి నాలుగు నెలలు కాకముందే ఎన్నికల్లో హామీలను ప్రజలను విమర్శిస్తున్నారన్నారు. ఇప్పటికే తాము ఆరుగ్యారంటీలో ఐదు గ్యారంటీలను అమలు చేశామన్నారు. ఆగస్టు 15న రైతులను రెండు లక్షల రుణమాఫీ సిఎం రేవంత్‌రెడ్డి వందశాతం చేస్తారన్నారు. సిద్దిపేట ఎంఎల్‌ఎ హరీష్‌రావు ఆగస్టు 15లోపు రుణమాఫీ చేయకుంటే రాజీనామా చేస్తారా.. చేస్తే తాను రాజీనామా చేస్తానని సవాల్ చేశారన్నారు. ఆగస్టు 15న హరీష్‌రావు రాజీనామ లేఖతో సిద్ధంగా ఉండాలని సూచించారు. అసెంబ్లీ ఎన్నికల్లో హరీహష్‌రావు ప్రతిపక్ష పార్టీలకు ఏజెంట్లు సైతం లేకుండ భయపెట్టిన సందర్భాలున్నాయన్నారు. ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని,. ఇక నీ ఆటలు సాగవన్నారు. కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు దైర్యంగా ఉండి ప్రచారం చేసి పేదింటి బిడ్డనుభారీ మెజార్టీతో గెలిపించాలని సూచించారు. వడ్డెర సంఘానికి ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటుకు కృషిచేస్తామన్నారు. బిజెపికి ఓటేస్తే మోడీ కార్పొరేట్ల చేతిలో దేశాన్ని పెడుతాడని విమర్శించారు. బిజెపి నాయకులు దేవుని పేరుతో రాజకీయం చేస్తూ లబ్ది పొందేందుకు యత్నిస్తున్నారన్నారు. పంచాయతీ నుండి పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనకు ప్రతి ఒక్కరి కష్టసుఖాలు తెలుసునని కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధు అన్నారు. తనను ఎంపిగా గెలిపిస్తే నియోజకవర్గం ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేస్తానన్నారు. ప్రజాసేవ చేసేందుకు ముందుకు వస్తున్న తనను ఆశీర్వదించి పార్లమెంట్‌కు పంపించాలని ప్రజలను కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సిద్దిపేట నియోజక వర్గంలో ఎన్సాన్‌పల్లి. పుల్లూరు, చిన్నకోడురు, నారాయణరావుపేట, నంగునూర్ మండలాల్లో పర్యటించిన మంత్రి కొండ సురేఖ, ఎంపి అభ్యర్థి నీల మధుకు కాంగ్రెస్ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. కాంగ్రెస్ జెండాలతో భారీ ర్యాలీ నిర్వహించారు. మంత్రి కొండ సురేఖ, ఎంపి అభ్యర్థి నీలం మధు ర్యాలీలో పాదయాత్ర చేపట్టి ఓటర్లను కాంగ్రెస్‌కు ఓటేయ్యాలని అభ్యర్థించారు. కాంగ్రెస్ న నాయకులు తాదురి శ్రీనివాస్‌గౌడ్, పూజల హరికృష్ణ, తిరుపతిరెడ్డి, మార్క సతీ,ష్, అత్తుఇమామ్, ముద్దం లక్ష్మి , వంగరి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# విలువైన ఇసుకను అక్రమంగా తవ్వేశారు



ప్రజాపక్షం ఎఫెక్ట్

**ప్రజాపక్షం/ఏటూరు నాగారం:** కోట్ల విలువైన ఇసుక ను అక్రమంగా అక్రమార్కులతో కుమ్మక్కై అడ్డగోలు తవ్వకాలకు తెలనొప్పి దన్నుగా నిలుస్తోంది. ఇసుక సురులు కుల్ల పొడి చేశారు. ఏటూర్ నాగారం మండలంలోని మానసపల్లి పట్టా ల్యాండ్ల పేరుతో గోదావరి నది పరివాహక ప్రాంతంలో ఇసుక అక్రమ దందా అవినీతి బాగోతం అధికారుల సాక్షిగా వెలుగు చూసిన నిజా లు, నిబంధనలు అతిక్రమించి నది గర్భంలో లోతుగా భారీ యంత్రాలతో ఇ సు కను తీయడం ద్వారా భూగర్భ జలాలు బయటికి వచ్చి చెరువులను తలపిస్తున్నాయి. అడ్డగోలుగా తవ్వడం వల్ల భూగర్భ జలాలు అడుగంటి పోతున్నాయి. త్రాగునీరు, సాగునీరు అందక పంట పొ లాలు ఎండిపోతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రీజినల్ వరంగల్ విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ అధికారుల సాక్షిగా అ ధికారుల క్షేత్రస్థాయి పరిశీలనలో ఇసుక కాంట్రాక్టర్లు భారీ యంత్రాలతో నిబంధనలు ఉల్లంఘించి టన్నుల కొద్ది ఇసుక రోజువారీగా తరలిస్తూ ఉల్లంఘనకు పాల్పడుతున్నట్లు అక్రమ తవ్వకాల బాగోతం బట్టబయలైంది. దీంతో టిఎస్ఎండిసి అధికారుల ఏం జరుగుతుందోనని గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి. ఇసుకను ఇస్తారా తవ్వి వేయడం వల్ల నదీ ప్రవాహంలో మార్పులు వస్తాయి దానివల్ల గోదావరి తీరంలో కో తకు గురై వర్షాకాలంలో ఆకస్మిక వరదలు ముంచెత్తి నివాసాలు పంట పొ లాలు దెబ్బతింటాయి. ఇసుకను విచ్చలవిడిగా తవ్వేస్తే గోదావరి గర్భంలో లోతు పెరుగుతుంది. గోదావరి ముఖద్వారం వెడల్పు అవుతాయి దానివల్ల గోదావరి నది జలాల్లో ఉప్పాదనం పెరుగుతుంది. వాటిలో మలినాలు ఇబ్బడి ముబ్బడిగా పోగు బడతాయి. బార లోహాల సాంద్రత ఎక్కువ ప్రజలు ఆరోగ్యం గుల్ల బారుతుంది. గోదావరి నది గర్భం ఎండిపోతుంది దానివల్ల ఇసుక తిన్నలపై ఆధారపడి జీవించే స్థానిక వన్యప్రాణుల మనుగడ ప్రమాదంలో చిక్కుతుంది. గోదావరి నదుల్లోనూ జీవజాతుల ఆవాసాలు నాశనం అవుతాయి. మచ్చ ఉత్పత్తులపై దృష్టిబావం కనిపించి వాటిపై ఆధారపడి బ్రతికే ఎందరికో ఉపాధి దెబ్బతింటుంది.

### తప్పు కప్పిపుచ్చుకునే ప్రయత్నంలో టిఎస్ఎండిసి అధికారులు

నిబంధనలకు విరుద్ధంగా మనసపల్లి ఇసుక క్వారీలో భారీ యంత్రాలతో లోతుగా 10 .మీటర్ల లోతులో ఇసుక తవ్వకాలు జరపడంతో భూగర్భ జలాలు వాటర్ వచ్చి ఇసుక క్వారీలో చెరువును తలపిస్తున్నాయి. విజిలెన్స్ అధికారుల తనిఖీలో లోతులో తవ్వకాలు జరిపినట్లు నిర్ధారణ అయింది. క్వారీలో చెరువును తలపించే విధంగా వాటర్ ఏమిటని అధికారులు ప్రశ్నించడంతో తప్పును కపు పుచ్చుకునేందుకు టిఎస్ఎండిసి అధికారులు వర్షంపడటంతో నీరుచేరడంజరిగిందని కట్టుకదలు అల్లుతున్నారు.

### వర్షాకాలంలో వరదలు ముంచెత్తే ప్రమాదం ఉంది

ఇసుకను ఇష్టారాజ్యంగా తవ్వి వేయడం వల్ల నది ప్రవాహంలో మార్పులు వచ్చి గోదావరి కోతకు గురి అయి వర్షాకాలంలో ఆకస్మిక వరదలు ముంచెత్తి నివాసాలు పంట పొలాలు దెబ్బతినే ప్రమాదం ఉంది. ఇప్పటికే గతంలో రామన్నగూడెం. కొండాయి. గ్రామాలలో పట్టా భూముల పేరుతో ఇష్టం వచ్చినట్లు తవ్వకాలు జరపడంతో వర్షాకాలంలో గోదావరి కరకట్ట కోతకు గురి అయింది. దీంతో ఆయా గ్రామాలు జలమయమయ్యాయి. గ్రామాల ప్రజలు బిక్కుబిక్కుమంటూ ప్రాణాలను అరచేతిలో పట్టుకొని సహాయ కేంద్రాలకు పరుగులు తీశారు. గ్రామాలలో భారీగా నష్టం వాటిల్లింది. గత వర్షాకాలంలో ఏటూర్ నాగారం ప్రాంతం కూడా వరదలతో ముంచెత్తింది. మరల వర్షాకాలంలో ఎలాంటి ముప్పు వాటిల్లకుండా ఉండేందుకు గోదావరి పరిసర కర కట్ట ప్రాంతంలో ఇసుక క్వారీ లను రద్దు చేయాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

## నేనున్నా.. ధైర్యంగా ఉండండి

### మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు



**ప్రజాపక్షం/మహా ముత్తారం :** పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించిన మంత్రి శ్రీధ ర్ బాబు, పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ, శుక్రవారం మహా ముత్తారం మండలంలోని బోర్రెగూడెం గ్రామానికి చెందిన జాడీ కీర్తి భాయ్ అంతిమయాత్రలో పాల్గొన్న మంత్రి శ్రీధర్ బాబు, పెద్దపల్లి పార్లమెంట్ అ భ్యర్థి గడ్డం వంశీకృష్ణ వారితో పాటు కాంగ్రెస్ మండల నా య కులు కార్యకర్తలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. మహా ముత్తారం మండల మ హిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు, సీనియర్ నాయకురాలు జాడి కీర్తి బాయి నిన్న సాయంత్రం ప్రమాదవశాత్తు మరణించగా వారి పార్థివ దేహానికి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపిన మంత్రి శ్రీధర్ బాబు వారితో పాటు పెద్దపల్లి కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ మాట్లాడుతూ, అనంతరం మంత్రి శ్రీధర్ బాబు మా ట్లాడుతూ కీర్తి బాయి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు పార్టీ కోసం ఎనలేని సేవ చేశారని, కాంగ్రెస్ పార్టీ ఒక మంచి నాయకురాలుని కోల్పోయిందని ఆమె ఆత్మకి శాంతి చేకూరాలని, ఆ భగవంతున్ని కోరుకుంటూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. వారి కుటుంబ సభ్యులకు మా కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా ఎప్పటికీ అండగా ఉంటుందని ఎవరు అధైర్య పడవద్దని అందరికీ నేనున్నానని తెలిపారు.

## బసవేశ్వరుడు అందరివాడు..

### మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు



**ప్రజాపక్షం/సిద్దిపేట అర్బన్:** కుల రహిత సమాజం కోసం కృషి చేసిన వ్యక్తి అని, బసవేశ్వరుడు అందరివాడు అని మాజీ మంత్రి, ఎంఎల్ఎ తన్నీరు హరీశ్‌రావు అన్నారు. శుక్రవారం బసవేశ్వరుని జయంతి సందర్భంగా సిద్దిపేట జిల్లా కేంద్రంలోని పొన్నాల వై జంక్షన్ వద్ద గల బసవేశ్వర స్వామి విగ్రహానికి లింగాయత్ సమాజంతో కలిసి హరీశ్‌రావు పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 12వ శతాబ్దంలోనే కుల రహిత సమాజం కోసం కృషి చేసి, ఆచరణలో అమలు చేసిన వ్యక్తి అని అన్నారు. సిద్దిపేటలో బసవేశ్వర భవన్ ఏర్పాటుకు నా సంపూర్ణ సహకారం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ రాజనర్సు,బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు కొండం సంపత్‌రెడ్డి,లింగాయత్ అధ్యక్షుడు బావుపల్లి యాదగిరి,ఆకుల ప్రశాంత్,శివకుమార్, వీరేశం, లింగాయత్ సమాజ మహిళలు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సుధీర్‌ను గెలిపించేందుకు కృషి

### మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



**ప్రజాపక్షం/వర్ధన్నపేట:** కాంగ్రెస్, బిజెపి పార్టీలు మోసపూరిత పార్టీలని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. వర్ధన్నపేట మండలంలోని లక్ష్మీ గార్డెన్ లో వర్ధన్నపేట మండల అధ్యక్షులు తుల కుమారస్వామి, కార్యక్రమం నిర్వహించగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, మాజీ అసెంబ్లీ స్పీకర్మధుసూదనా చారి పాల్గొన్నారు. బిఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి మారేపల్లి సుధీర్ కుమార్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. విస్తృత స్థాయి సమావేశంలో కాంగ్రెస్ పార్టీ వైఫల్యాలను ఎల్ఇడి తెరల పై ప్రదర్శించి ప్రజలకు వివరించారు. మరోసారి ఎంపి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బోగస్ మాటలకు ప్రజలు మోసపోవద్దని ఈ సందర్భంగా ఎర్రబెల్లి విజ్ఞప్తి చేశారు. ఎంపీపీ అన్నమనేని అప్పారావు, జడ్పిటిసి మార్గం బిక్షపతి, అన్ని గ్రామాల సర్పంచులు ఎంపిటిసిలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌తోనే అన్నివర్గాలకు సంక్షేమం







### వరంగల్ ఎంపి అభ్యర్థి కడియం కావ్య, ఎమ్మెల్యే సత్యనారాయణ రావు

**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** కాంగ్రెస్ పాలనలోనే అన్ని వర్గాల సంక్షేమం, అభివృద్ధి జరుగుతుందని వరంగల్ ఎంపి అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. భూపాలపల్లి నియోజకవర్గ కేంద్రంలోనీ సుంధరయ్య నగర్‌లోని సిపిఎం గుడిసెవాసులతో నిర్వహించిన సమావేశ కార్యక్రమంలో భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావుతో కలిసి వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపి అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ.. కాంగ్రెస్ పాలనలోనే అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని, ఒక చెయ్యిని గెలిపించారని, మరో చెయ్యిని గెలిపిస్తే రెండు చేతుల చప్పట్ల శబ్దానికి అటు మోడీ ఇటు అరూరికి దిమ్మదిరిగాలన్నారు. మీ ఇంటి బిడ్డగా నిండు మనసుతో నన్ను ఆశీర్వదించి భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ.. కేంద్ర బిజెపి రైతుల ఎరువుల సబ్సిడీలు ఎత్తివేసి ఆధాని, అబనీలకే కొమ్ము కాస్తూ వాళ్ళు చెప్పిన ధరలనే నిర్ణయిస్తున్నారన్నారు. మన వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్యని భారీ మెజారిటీతో గెలిపించుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా సిపిఎం కార్యదర్శి బందు సాయిలు, కాంగ్రెస్ జిల్లా నాయకులు బుర్ర కొమురయ్య, అప్పం కిషన్, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, సిపిఎం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


### పాలకుర్తి నియోజకవర్గ సత్తా చాటాలి

#### ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

**రాయపర్తి:** వరంగల్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి క డియం కావ్యను లక్ష్య మెజారిటీతో గెలిపించాలని పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి శుక్రవారం మండలంలోని బంధనపల్లి, కొత్తూరు, సన్నూరు, వెంకటేశ్వరపల్లి గ్రామంలో పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో పా ల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎంపి ఎన్నికల్లో పాలకుర్తి నియోజకవర్గ సత్తా చాటాలి లక్ష మెజారిటీ దిశగా కార్యకర్తలు పని చెయ్యాలనీ, డా, కడియం కావ్యకు అఖండ మెజారిటీ అందించి సీఎం రే వంత్ రెడ్డి కి బహుమతిగా అందిద్దామని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ అధ్యక్షులు, మండల అధ్యక్షులు ఈదుల కంటి రవీందర్ రెడ్డి, మండల నాయకులు మాచర్ల ప్రభాకర్ రెంటాల, గోవర్ధన్ రెడ్డి, సిరికొండ కృష్ణారెడ్డి, ఈ రెడ్డి నర్సింహా రెడ్డి, ముద్ర బోయిన వెంకన్న,మందాటి సుదర్శన్ రెడ్డి, గుగులోతు శ్రీనివాస్ నాయక్, శ్రీనివాస్ రెడ్డి, మహిళా అధ్యక్షురాలు మునిత, వనజారాణి, తదితరులు పాల్గొన్నారు.

## మతోన్మాద బిజెపిని ఓడించాలి

### తుమ్మల వెంకట్ రెడ్డి సిపిఎం జిల్లా కార్యదర్శ



**ప్రజాపక్షం/ఏటూరు నాగారం :** ఏటూర్ నాగారం మండల కేంద్రంలో సిపిఎం పార్టీ ఎన్నికల ప్రణాళిక బుక్లెట్ విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకటరెడ్డి మాట్లాడుతూ, కేంద్రంలో నరేంద్ర మోడీ పరిపాలనలో గత పదేళ్లలో ప్రధానమైన నాలుగు మూల స్తంభాలైన లౌకికత్వం, ఆర్థిక స్వాలంబన, ప్రజాస్వా మ్యం, సామాజిక న్యాయం, ఫదరలిజం, దెబ్బతిని దేశంలో ప్రజాస్వామ్య విలువలు మంటకల్పి నిరంకుషత్వం పెరిగిపోయిందని ప్రశ్నించే గొంతులను దేశద్రోహుల పేరుతో అరెస్టు చేస్తుందని ఇటీవల న్యూస్ క్లిక్ ఎడిటర్ ప్రభీరపూ ర్కాయస్థ నుఅరెస్టు చేసిందని దేశంలో రాజ్యాంగాన్ని మార్చివేసి మనువా ద సిద్ధాంతం అమలు చేసే ప్రయత్నం చేస్తూ సనాతన సంప్రదాయాల పేర ఇతర మతాల మీద దాడి చేస్తూ దేశంలో మతసామ రహస్యాన్ని దెబ్బతిస్తుందనీ పేర్కొన్నారు. అంతే కాకుండా పబ్లిక్ రంగ సంస్థల ను కార్పొరేట్ శక్తులకు కారు చౌకగా అమ్ముచున్నదని పేర్కొన్నారు. దేశంలో వామపక్షాల బలం చేకూర్చాలని పార్లమెంటులో వామపక్షాల బలం పెరిగితే మత సామరస్యం కాపాడుతూ, విద్యలో ఆరు శాతం కేటాయిస్తామని, ప్రజల ఆరోగ్యాన్ని కాపాడుతామని, దేశంలో ప్రజా పంపిణీ వ్య వస్థ పటిష్టం చేసి 14 రకాల వస్తువులను ప్రజలకు అందిస్తామని, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇస్తామని, కనీస వేతనం 26000 ఇస్తామని, పబ్లి క్ రంగ సంస్థ లు కాపాడుతామని పేర్కొన్నారు. మహబూబాబాద్ పార్లమెంటు నియోజకవర్గంలో సిపిఎం బలపరిచిన ఇండియా కూటమి అభ్య ర్థి పోరిక బలరాం నాయక్ ను గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి రెడ్డి సాంబశివ, జిల్లా కమిటీ సభ్యులు ఎండి దావూద్, దుగ్గి చిరంజీవి, తోలెం క్రిష్టయ్య, చిటమ ట రమేష్, బాలోజు రమేష్, బోట కృష్ణ, నాయిని కిష్టయ్య పాల్గొన్నారు.

## వెంకట్రాంరెడ్డికి గుణపాఠం తప్పదు



**ప్రజాపక్షం/గజ్వేల్:** ప్రాజెక్టుల నిర్మాణంలో భాగంగా నిర్వాసితులకు ప్యాకేజీలు ప్రకటించి అమలు చేయని ముంపు బాధితుల ఉసురు బిఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రాంరెడ్డికి తప్పకుండా తగులుతుందని డిసిసి అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డి విమర్శించారు. శుక్రవారం కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్‌కు మద్దతుగా మున్సిపల్ పరిధిలోని సంగుపల్లి, గజ్వేల్ పట్టణంలో ఇంటింటిప్రచారం చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. అభివృద్ధి పేరిట కోట్లాది రూపాయలు పక్కదారి పట్టగా, జరిగిన అవినీతిపై విచారణ జరిపిస్తామని స్పష్టం చేశారు. 10 ఏళ్లు గడిచినప్పటికీ రింగురోడ్డు నిర్మాణం పూర్తి కాలేదని, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ అస్తవ్యస్తంగా మారిందని, చిన్న వర్షం పడిన ప్రధాన రోడ్లపై నీరు నిలుస్తుందని, ఇక వివిధ వార్డులలో పరిస్థితి మరీ దారుణంగా ఉంటుందని, హామీ ఇచ్చిన 5 వేల ఇళ్లు కట్టివ్వలేదని ఆరోపించారు. అభ్యర్థి నీలం మధు ముదిరాజ్‌కు అండగా నిలిచి, కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించాలని వివరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మాజీ కార్పొరేషన్ చైర్మన్ భూంరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ గాడిపల్లి భాస్కర్, నేతలు నక్క రేగొండ గౌడ్, నాయిని యాదగిరి, మొనగారి రాజు, రాములు గౌడ్, నర్సింలు, కృపానందం, చంద్రయ్య, లక్ష్మణ్, సురేష్, ప్రేమ్ కుమార్, నేత నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## బివిఆర్ఐటి ఇంజినీరింగ్ కళాశాలకు జాతీయ స్థాయి బహుమతి

### విద్యార్థులకు ప్రత్యేక జ్యూరీ అవార్డు కళాశాల ప్రిన్సిపాల్ డా.సంజీవ్ దూబే

**ప్రజాపక్షం/నర్సాపూర్ :** నర్సాపూర్ పట్టణ సమీపంలోని బివిఆర్ఐటి కళాశాలకు దేశంలోనే ప్రథమ స్థానం లభించిందని కళాశాల ప్రిన్సిపాల్ డా॥ సంజీవ్ దూబే తెలిపారు. బెంగుళూరులొ చదువుతున్న విద్యార్థులు ఎల్ అండ్ టి టెక్నాలజీ సర్వీసెస్ అతిపెద్ద ఇంజనీరింగ్ హ్యాకథాన్ టెక్జియం 2024 బెంగుళూరు నందు గురువారం నిర్వహించబడిన ఈ పోటీలలో పాల్గొన్న విద్యార్థులకు మొదటి స్థానం లభించిందని తెలిపారు. మొదటి బహుమతిగా పది లక్షల నగదు, ప్రత్యేక జ్యూరీ అవార్డు లభించిందని అన్నారు. 2024 ఇంజనీరింగ్ విద్యార్థుల కోసం భారతదేశపు అతిపెద్ద ఇన్నోవేషన్ ప్లాట్ఫారమ్ తన ఏడవ ఎడిషన్ను ముగించింది. ఎల్‌టిటిఎస్ యొక్క సరికొత్త బెంగళూరు క్యాంపస్లో జరిగిన వార్షిక సాంకేతిక పోటీలో దేశవ్యాప్తంగా 503 ఇంజనీరింగ్ కళాశాలల నుండి 36,765 మంది విద్యార్థులు నమోదు చేసుకోగా వారిలో బీవీఆర్ఐటీ ఇంజనీరింగ్ కళాశాల ప్రథమ స్థానంలో మొదటి విజేతలుగా పది లక్షలు బహుమతి, ప్రాజెక్ట్ ప్రత్యేక జ్యూరీ బహుమతి గెలుపొందారని సంతోషం వ్యక్తం చేశారు. 2016లో ప్రారంభించినప్పటి నుండి, టెక్జియం అనేది ఎల్ అండ్ టి టెక్నాలజీ సర్వీసెస్ ఎల్ టి టి ఎస్ ద్వారా నిర్వహించబడుతున్న అకాడెమియా ఇండస్ట్రీ ఇంజనీరింగ్ ఇన్నోవేషన్ హ్యాకథాన్గా అత్యంత ప్రజాదరణ పొందింది. ఈ ఏడాది పోటీలో విజేతలకు మొత్తం రూ 18 లక్షలకు పైగా బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా కళాశాల యాజమాన్యం శ్రీ విష్ణు ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మన్ కె వి విష్ణు రాజు, సెక్రటరీ శ్రీ ఆదిత్య విశ్వం విజేతలైన విద్యార్థులను డిపార్ట్మెంట్లను అభినందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్, డా॥ లక్ష్మీ ప్రసాద్, హెచ్‌ఓడిలు, డీజీఎం కాంతారావు, మేనేజర్ బాపిరాజు, అశోక్ రెడ్డి, సురేష్ విద్యార్థులు పాల్గొన్నారు.

